క్లుప్తంగా

ప్రతిభ వెలికితీసేందుకే అథ్లెటిక్స్ మీట్



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్స్‌పాల్

గుత్తి రూరల్: గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు రూరల్ బాలికల అథ్లెటిక్స్ మీట్ దోహదపడుతాయని ఎంఈఓ రవినాయక్, ప్రిన్స్‌పాల్ ఉషారాణి, ఆర్డీటీ ఏటీఎల్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం రజాపురం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గుత్తి, పెద్దవడుగూరు మండలాల్లోని 15 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 130 విద్యార్థులకు రూరల్ బాలికల అథ్లెటిక్స్ మీట్- 2023 నిర్వహించారు. ం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందించారు.

గద్దర్‌కు ఘన నివాళి



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న కళాకారులు

గుత్తి: పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద ప్రజా గాయకుడు గద్దర్ మృతికి కళాకారులు, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ నాయకులు మంగళవారం సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాకారులు రామదాసు, అంజన్‌ప్రసాద్, కాశీం, నాగార్జున గద్దర్ జీవిత చరిత్రను పాట రూపంలో తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు లాలెప్ప, డప్పు ఓబులేసు, మాజీ సర్పంచు తిరుపాల్ ,సీపీఐ, సీపీఎం, బిఎస్పీ నాయకులు రాందాసు, మధు, రామకృష్ణ, వెంకటరాముడు, రాజు, మాబు, మల్లి, రామాంజనేయులు, కొండయ్య, విజయ్, వీరన్న, చలపతి పాల్గొన్నారు.

శ్రావణ ఉత్సవాలపై నేడు సమీక్ష

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ ఏడాది శ్రావణమాసం ఉత్సవాల నిర్వహణలో భాగంగా నేడు అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ డీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆలయంలో ఈనెల 17 నుంచి వచ్చేనెల 14 వరకూ శ్రావణమాసం ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా రామదూత నిలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు సమీక్ష నిర్వహిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా చిన్నపీర్ల పండగ



పామిడితో పీర్లస్వాముల ఊరేగింపు దృశ్యం

పామిడి/ గుత్తి/ పెద్దవడుగూరు: పట్టణంలో పామిడి, గుత్తి, గుత్తిఆర్ఎస్‌తోపాటు పెద్దవడుగూరులో మంగళవారం చిన్న మొహర్రం ఘనంగా నిర్వహించారు. ఉదయం పీర్లస్వాములను అగ్నిగుండ ప్రవేశం చేయించారు. అనంతరం పట్టణవీధుల్లో ఊరేగించారు. యువకులు చిందేస్తూ ముందుకుసాగారు. భక్తులు అడుగడుగునా పీర్లస్వాములను దర్శించుకులు మొక్కులు తీర్చుకున్నారు. రాత్రిని పీర్లను జలధికి తరలించారు.

ఎస్పీని కలిసిన ఐఓసీ అధికారి

గుంతకల్లు: ఎస్పీ శ్రీనివాసరావును ఐఓసీ డిపో చీఫ్ మేనేజర్ నవీన్‌కుమార్ మంగళవారం కలిశారు. మంగళవారం ఎస్పీ చాంబర్లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నక్కనదొడ్డి వద్దనున్న ఐఓసీ డిపో భద్రతపై చర్చించారు.

నేడు 'గడప గడపకూ'

పామిడి: గజరాంపల్లి, పొగరూరులో బుధవారం ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

జగనన్నతోనే పేదల సంక్షేమం



ఎదురూరులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- ఎమ్మెల్యేలు వై వెంకట్రామిరెడ్డి జొన్నలగడ్డ పద్మావతి

పామిడి: ముఖ్యమంత్రి జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఎదురూరు, అక్కజాంపల్లిలో సర్పంచ్ మహేశ్వరి, రామాంజనేయులు, గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎదురూరు దళితవాడలో ఇంటిపై విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో ఏర్పాటు చేయాలని స్థానికుడు సుందరయ్య ఎమ్మెల్యే కోరారు. సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏఈ మధుసూదన్‌రావుకు సూచించారు. ఇబ్బందుల్లో ఉన్న 2 కుటుంబాలకు రూ.5 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్న సీఎం జగన్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే రెండుకళ్లుగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అధికారం కోసం సూపర్‌సిక్స్ పథకాలంటూ ప్రజలను బురిడీ కొట్టించాలనుకుంటున్న అల్‌ఫ్రీ బాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరన్నారు. సినిమా షూటింగ్‌లతో బిజీబిజీగా ఉండే జనసేన అధినేత, బాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌ను ఎన్నికలు సమీపించడంతో రాజకీయ బస్సు యాత్రలు చేస్తూ మభ్యపెడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారదాహంతో కుమ్మక్కైన వారిద్దరినీ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జోజోడే కుమార్, అనుంపల్లి సూరి, మహబూబ్‌బాషా, ఫర్యాద్, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ సోమశేఖర్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచులు డీసీ ముత్యాల్‌రెడ్డి, పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, నక్కా ఓబులేసు, బయపరెడ్డి, గుజ్జర ఓబులేసు, హరినాథ్ రెడ్డి, వెంకటరెడ్డి, ఎర్రిస్వామి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నార్పల: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె బొందలవాడ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులు సమస్యలు తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కష్టాలను తెలుసుకున్న జగనన్న వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. పార్టీలు, వర్గాలు, కులమతాల కతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేక టీడీపీ నాయకులు, పచ్చ పత్రికలు ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నిస్తున్నాయన్నారు. అయితే జగనన్న చేస్తున్న మేలు ప్రజలకు తెలుసని, పచ్చకుట్రలు వారే తిప్పికొడతారన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు,కో ఆప్షన్ షాబీరా, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, నాయకులు కొనంకి రంగయ్య, కపాడం రాజు, బూసి నారాయణ, నాగార్జున, పెద్దన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో బడుగులకు పెద్దపీట



పార్టీలో చేరిన వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- 100 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రి అర్బన్: వైఎస్సార్‌సీపీలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నందలపాడులోని టీడీపీకి చెందిన వంద కుటుంబాలకు వారు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీలోకి వెల్లువలా చేరికలు మొదలయ్యాయన్నారు. సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి వస్తున్నారన్నారు. తమ పార్టీ అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకుంటుందన్నారు. సామాజిక న్యాయంలో వైఎస్సార్‌సీపీ ముందంజలో ఉందరు.వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో జోయల్ గణేష్, ఏసురత్నం, యోహాన్, వరప్రసాద్, ఆంథోని, సత్య, శివ, నవదీప్, నరసింహులు, కిశోర్ ఉన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం వైఎస్.జగన్‌కు మద్దతివ్వాలని కోరారు. టీడీపీ హయాంలో రాష్ట్రం అంధకారంలోకి నెట్టబడిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అన్ని రాష్ట్రాలు జగనన్న పాలన వైపు చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీరంగయ్య, డివి.కుమార్, మనోజ్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేలతో రైతులకు అన్నిరకాల సేవలు



ఆర్బీకే భవనాన్ని ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

గార్లదిన్నె: గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మంగళవారం వారు శిరివరంలో రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలతోపాటు రైతులకు అవసరమైన అన్ని సేవలు ఆర్బీకేల ద్వారా అందుతాయన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా పల్లె చెంతకే వైద్యం అందిస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటి వద్దే వైద్యసేవలు అందుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యలు ఏ ప్రభుత్వం తీసుకోలేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, సర్పంచు జగన్నాథ, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ తేజోత్స్న, పీహెచ్‌సీ డాక్టర్ గౌతమి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గుంతకల్లుటౌన్: స్థానిక హనుమాన్‌సర్కిల్ వద్ద వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించని పలువురు ద్విచక్రవాహనదారులకు జరిమానా విధించారు. వన్‌టౌన్ ఎస్ఐ మురారిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి రథసారథి సీఎం వైఎస్ జగన్



వీరారెడ్డిపల్లెలో సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ప్రగతి రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. వీరారెడ్డిపల్లెలో మంగళవారం ఆయన పర్యటించి స్థానికులతో సమస్యలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలే పెత్తనం చెలాయించాయని, కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటికే వస్తున్నాయన్నారు. సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నప్ప, మాజీ సర్పంచు భీమేశ్వరరెడ్డి, నాయకులు సురేంద్ర, నరేంద్రరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, చితంబరరెడ్డి, బాలానారాయణరెడ్డి, ఈశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రి: గన్నెవారిపల్లి కాలనీ సచివాలయం- 2 పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. కాలనీలో దాదాపు రూ.2 కోట్లతో డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు హర్షవర్ధన్‌రెడ్డి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్యతో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నూర్‌బాషా సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షురాలిగా వన్నూర్‌బీ



గుత్తి: రాష్ట్ర నూర్ బాషా, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షురాలిగా వన్నూర్‌బీ (గుత్తి మున్సిపల్ చైర్‌పర్సన్) నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘం జాతీయ నాయకులు ఉత్తర్వులు జారీ చేసినట్లు వన్నూర్‌బీ తెలిపారు. వన్నూర్‌బీ నియామకం పట్ల జిల్లా నూర్‌బాషా సంఘం సభ్యులు, ముస్లిముం, దూదేకుల కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూదేకుల, ముస్లింల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

చిరు వ్యాపారుల ఆర్థిక ప్రగతే లక్ష్యం

గుంతకల్లుటౌన్: చిరువ్యాపారులకు ఆర్థికంగా చేయూతనందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. మంగళవారం పట్టణ మహిళా సమాఖ్య భవనంలో పీఎంస్వనిధి యోజనపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో 303 మంది చిరువ్యాపారులకు రూ.53.50 లక్షల రుణాల్ని వారి వ్యక్తిగత ఖాతాల్లో జమచేశారు. కమిషనర్ మాట్లాడుతూ వీధివిక్రయదారులకు పీఎం స్వనిధి యోజన, జగనన్నతోడు ద్వారా అందిస్తున్న రుణాలను వ్యాపార అభివృద్ధికి సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. అనంతరం చిరువ్యాపారులకు సకాలంలో రుణాలు మంజూరు చేస్తున్న బ్యాంకు అధికారులు, ప్రత్యేక చొరవ చూపుతున్న మెప్మా సిబ్బందిని కమిషనర్ శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. బ్యాంకులకు క్రమంగా కంతు చెల్లిస్తున్న చిరువ్యాపారులను సత్కరించారు. మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం భవాని, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మాటిచ్చాడు.. ఇరవై రోజుల్లో నెరవేర్చాడు



తురకపల్లిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు

గుత్తి రూరల్: తురకపల్లిలో సీసీ రోడ్డు నిర్మిస్తానని మాటిచ్చిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఇరవై రోజుల్లోనే నెరవేర్చారు. వివరాల్లోకెళ్తే... తురకపల్లి గ్రామంలో జూలై 14న జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా సీసీ రోడ్డు నిర్మించాలని ఓసీ కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. డ్రైనేజీలు లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపై ప్రవహిస్తుండటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని మహిళలు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.10 లక్షలు ఎమ్మెల్యే నిధులు కేటాయించి హామీ ఇచ్చిన ఇరవై రోజుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. మంగళవారం సీసీరోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ సుందరమ్మ, ఎంపీటీసీ సుమలత, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రంగస్వామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు ఎమ్మెల్యే వైవీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్ర

గుంతకల్లు: 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ రవీంద్ర సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఈఆర్ఓ, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రవీంద్ర మాట్లాడుతూ ఈనెల 10, 11, 12 తేదీల్లో స్పెషల్ డేగా పరిగణించి బీఎల్‌ఓల ద్వారా ఓటరు నమోదు చేయిస్తున్నామన్నారు. తహసీల్దార్ రాము, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు.

శింగనమల: నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన వారందరినీ ఓటరుగా నమోదు చేయిద్దామని నియోజకవర్గ ఎన్నికల ఓటరు నమోదు అధికారి సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 21 నుంచి ఓటరుగా నమోదుపై బీఎల్ఓ ఇంటింటి సర్వే చేస్తున్నారన్నారు. ఈడీటీ రామకృష్ణ, డీటీ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేత ఎస్వీ నారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి దివ్యాంగుల కృతజ్ఞతలు

గుత్తి: ఇంటి నివేశన స్థలాలు ఇవ్వడంతో గుత్తి వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం నాయకులు దేవికుమార్, రమీజా బి, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, రవికుమార్, రంగయ్య, కంబయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ 104 మందికి ఇంటి నివేశన స్థలాలు మంజూరయ్యాయన్నారు.

వైఎస్సార్‌బీమా తక్షణసాయం అందజేత

పామిడి: పీ కొండాపురం గ్రామానికి చెందిన తాటికొండ జమ్మన్న అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్‌బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను మృతుడి భార్య లక్ష్మికి వైఎస్సార్‌సీపీ 1,2 వవార్డు ఇన్‌చార్జ్‌లు మునగల రంగనాయకులు, ఆటో సత్య మంగళవారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పీ సునీల్ కుమార్‌రెడ్డి తనవంతుగా బాధిత టీ లక్ష్మికి రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. నాయకులు, జమ్మన్న, పెద్ద ఎల్లయ్య, లక్ష్మన్న పాల్గొన్నారు.

గుండె వైద్యశిబిరం

నార్పల: మండల కేంద్రంలోని తిక్కయ్యస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మార్క్‌సూపర్ స్పెషాలిటీ వైద్యులు దాదాపు 250 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. నాయకులు నార్పల శ్రీనివాస్‌రెడ్డి, ఉప

సంక్షిప్త సమాచారం

సర్పంచు గవ్వల శ్రీరాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, శివయ్య, గోపాల్, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

బుక్కరాయసముద్రం: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ప్రభుత్వ ఆయుష్ సీనియర్ డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు సూచించారు. మంగళవారం కొర్రపాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అనంతపురం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో కళ్లకలక నివారణపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. . అనంతరం విద్యార్థులకు ముందస్తుగా మందులను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోటీన్ డబ్బాల పంపిణీ

గుంతకల్లుటౌన్: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం లయన్స్‌క్లబ్ వారు 43 మంది గర్భిణులకు ప్రోటీన్ పౌడర్ బాక్స్‌లతో పాటు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. స్త్రీ వైద్యనిపుణురాలు డాక్టర్ సుజాత తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. లయన్స్‌క్లబ్ గవర్నర్ ఇల్లూరు గోపి, పట్టణాధ్యక్షుడు కోటేశ్వర్‌ప్రసాద్, కార్యదర్శి జగన్‌మోహన్, కోశాధికారి గుంతా రమేష్, సభ్యుడు బాలాజీ, రీజినల్ చైర్మన్ మధుమోహన్, రంగస్వామి పాల్గొన్నారు.

అనారోగ్యంతో అర్చకుడి మృతి



భరత్ (ఫైల్)

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన కాశీవిశ్వేశ్వరాలయంలో అర్చకుడిగా పని చేస్తున్న భరత్ (32) ఆదివారం రాత్రి మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ యువనేత, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, కసాపురం ఆలయ పాలకమండలి సభ్యుడు త్యాగరాజు మంగళవారం భరత్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, కసాపురం మాజీ సర్పంచ్ తిక్కస్వామి, బెస్త మనోహర్, వంశీ యాదవ్ ఉన్నారు.

ఎన్నికల నియమాలు పాటించాలి

యాడికి: వార్డు ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కోనరోడ్డులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి రోడ్‌షో చేసేందుకు యత్నించాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ అక్కడికి చేరుకుని అస్మిత్‌తో చర్చించి రోడ్‌షో విరమింపజేశారు.

పెద్దవప్పూరు: సర్పంచ్ ఉప ఎన్నికల దృష్ట్యా గ్రామంలో సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యవు తప్పవని యాడికి సర్కిల్ సీఐ శంకర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆయన సిబ్బందితో దేవునిఉప్పలపాడు గ్రామంలో పర్యటించి ఇరుపార్టీల నాయకుల ఇళ్లల్లో సోదాలు చేశారు. ఎస్ఐ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

గుంతకల్లు రూరల్: మొలకలపెంటలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడతామని ఎంపీడీఓ వెంకటరమణప్ప తెలిపారు. సర్పంచ్ మురహరినాయుడు సమాచారం మేరకు ఎంపీడీఓ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశ్వినితో కలిసి మంగళవారం గ్రామంలో పర్యటించారు. కొత్తబోరు త్వరలోనే ఏర్పాటు చేస్తామని, అంతవరకూ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని అధికారులు తెలియజేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోండి

యల్లనూరు: జంగంపల్లి, పాతపల్లి, బొప్పేపల్లిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామకృష్ణ ప్రజలకు సూచించారు. మంగళవారం ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించారు. పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బుధవారం నుంచి 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందన్నారు. గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. ఇదిలా ఉండగా పాతపల్లి వార్డు, బొప్పేపల్లి మూడో వార్డు, జంగంపల్లి సర్పంచు స్థానాలకు మంగళవారం నామినేషన్లు అభ్యర్థులు వేయలేదని ఎంపీడీఓ వీరరాజు తెలిపారు.